GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN

WANAPARTHY

DEPARTMENT OF HISTORY

JIGNASA PROJECT WORK ON

# TELANGANA JAANAPADA JAATHARALU - WANAPARTHY ZILLA

Under the guidance of

SRI POTHURAJU SRINIVAS

Submitted By

1. G. DIVYA
2. A. VASANTHA
3. V. SUVARNA
4. A.S THYSEEM
5. A. VISHWAJA
6. D. TULASI

# CERTIFICATE

This is to certify that **G. DIVYA** Roll No. 19033019129518, **A. VASANTHA** Roll No. 19033088129501, **V SUVARNA** Roll No.20033019129574**, A S THYSEEM** Roll No.20033019874001**, A VISHWAJA** Roll No.20033019129004, **D TULASI** Roll No.20033019129013 are Studying BA(HEP) has completed this original project work on "**TELANGANA JAANAPADA JAATHARALU -WANAPARTHY ZILLA".** They prepared this project report in collaboration with History Department

Signature of Supervisor | Signature of Principal

# DECLARATION

We are Studying BA(HEP) III year at Government Degree College For Women Wanaparthy during the academic year 2021-2022 here by declare that this is our Original project work on **"TELANGANA JAANAPADA JAATHARALU - WANAPARTHY ZILLA"** Submitted under the Guidance of Sri.P.Srinivas Lecturer in **History.**


1. G. DIVYA
2. A. VASANTHA
3. V. SUVARNA
4. A.S THYSEEM
5. A. VISHWAJA
6. D. TULASI

# కృతజ్ఞతలు

మేము ఈ ప్రాజెక్టు వర్కు ఎంచుకోవడానికి సహకరించిన మా కళాశాల ప్రిన్సిపాల్ గారు శ్రీ ఎస్. సురేష్ కుమార్ గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము.

ఈ ప్రాజెక్టుకు సహకరించిన దేవాలయ అధికారులకు, ప్రధాన పూజారులకు, జిల్లా గ్రంథాలయ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

అలాగే మాకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

Yours faithfully

# ఉద్దేశ్యం

చరిత్ర అంటే ఏమిటి? అనే గ్రంథంలో **ఇ.హెచ్. కార్** గారు చాలా స్పష్టమైన, నిర్దిష్టమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. "**చరిత్ర ఖచ్చితంగా శాస్త్రమే తక్కువ కాదు ఎక్కువ కాదు** "**History is a Science No Less No More** " అని **J.B.Bury** అనే పండితుడు పేర్కొనడం జరిగింది. ఎందుకంటే ఆధారాలు లేని చరిత్ర పురాణం అవుతుంది తప్పా చరిత్ర కాదు. ఆధార భరితమైన సమాచారమే కచ్చితమైన చరిత్ర అవుతుంది.

మహాకవి శ్రీశ్రీ పలుకులలో " **రాజు ఎక్కిన పల్లకి కాదోయ్ అది మోసిన బోయీ లెవ్వరు – తాజ్ మహల్ కట్టించిన వాడు కాదు రాళ్ళెత్తిన కూలీలెవ్వరు** " అని చరిత్రపై ఖచ్చితమైన అభిప్రాయాన్ని, చరిత్ర బాధ్యతను గుర్తించారు.

తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ఎన్నో అందమైన గుళ్లు గోపురాలు విభిన్న మతాలకు సంబంధించిన సాంస్కృతిక వారసత్వ సంపదలు తెలుసుకోవడం అనేది విద్యార్థులకు చాలా ఉపకరిస్తుంది. అందుకే వనపర్తి జిల్లాలోని ప్రధాన దేవాలయాలు మరియు జాతరలు అనే అంశాన్ని ఎంచుకొని మా ప్రియమైన విద్యార్థినులకు ఇవ్వడం జరిగింది. వీరు ఎంతో కష్టపడి మంచి సమాచారాన్ని వారు సేకరించారు వారికి మా కళాశాల చరిత్ర విభాగం నుండి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# లక్ష్యాలు

- వనపర్తి జిల్లాలోని ప్రధాన దేవాలయాలను గుర్తించడం.
- వాటి చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకోవడం.
- పల్లె ప్రజలు జరుపుకునే జాతరల ను గుర్తించడం.
- పల్లె ప్రజలు జరుపుకునే జాతర పూజా విధానాన్ని తెలుసుకోవడం.
- వాటి ద్వారా సాంస్కృతిక వారసత్వ సంపదను వారు గ్రహించడం జరుగుతుంది.
- స్థానిక చరిత్రను తెలుసుకోవడం ద్వారా విద్యార్థినులు కార్యోన్ముఖులు అవుతారు.
- ఈ సమాజంలో నైతే నైతిక విలువలతో కూడుకున్నటువంటి విశ్వాసాలు నమ్మకాలు ఉంటాయో ఆ సమాజం శాంతి సౌభాగ్యాలను కలిగి ఉంటుంది.
- ఈ ప్రాజెక్టు వర్క్ చేయడం ద్వారా విద్యార్థులలో భవిష్యత్తులో మంచి రీసెర్చ్ స్కాలర్ గా ఎదిగే అవకాశము కల్పించబడుతుంది.

# తెలంగాణ జానపద జాతరలు – వనపర్తి జిల్లా

## తెలంగాణ నామకరణం :

కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం, కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరం ఈ మూడు గొప్ప శైవ క్షేత్రాలు. ఈ మూడు శైవక్షేత్రాలను నడుమున ఉన్న ప్రాంతానికి " త్రిలింగ " దేశమని పేరు వచ్చింది. "ఆణెం " అంటే" దేశం" అని అర్థం. కాలగమనంలో త్రిలింగ శబ్దమూ" త్రిలింగఅనేం " అయినది. త్రిలింగ శబ్దమే మారి "తెలంగాణము" అనే పేరు వ్యవహారంలోకి వచ్చింది. ముసల్మాన్ చరిత్రకారులు దీనిని "తిలింగ్ " అని వ్యవహరించారు. తెలంగాణ అంటే "తెలుగువారు ఉండు దేశం" అని అర్థం. తెలంగాణ ఒకప్పుడు దక్షిణాపథ మన విశాల భూభాగాన్ని ఆక్రమించి ఉండేది. కానీ కాలక్రమంలో చిలుకల వేర్వేరు రాజుల ఆధిపత్యంలోకి వెళ్లినందున వేర్వేరు పేర్లు వచ్చాయి. ప్రస్తుతము తెలంగాణ శబ్ద 33 జిల్లాలకు నిలిచిపోయింది.

## వనపర్తి జిల్లా ( సంస్థాన ) ప్రస్థానం

### వనపర్తి చరిత్ర:

వనపర్తి జిల్లాకు పూర్వం" వనపురి " అనే పేరు ఉండేది. వనాల తల్లి వనంపతి. వనం +పతి =వనపతి అదే కాలప్రవాహంలో వనపర్తి గా ఏర్పడిందని జానపదులు చెప్పుకుంటారు. వనపర్తి జిల్లా ఏర్పడకముందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సంస్థానాఖిల్లాగా ప్రసిద్ధి. వాటిలో వనపర్తి సంస్థానం పేరెన్నికగన్నది. నాటి సంస్థానాధీశులు సాహిత్యం కళా రంగాలకు ఎనలేని ప్రోత్సాహాన్ని అందించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి గొలుసుకట్టు చెరువులు తవ్వించారు. అప్పటి కట్టడాలు నాటి వైభవానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. వనపర్తి సంస్థానాధీశుల పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించినట్లు స్థానికులు చెప్పుకుంటారు.125 ఏళ్ల క్రితం వారు నిర్మించిన రాంసాగర్ బంగ్లా( ఇప్పటి పాలిటెక్నిక్ బంగ్లా ) నేటికీ చెక్కు చెదరలేదు.

వనపర్తి జిల్లా ఏర్పడిన తర్వాత వనపర్తి, ఆత్మకూర్, గోపాల్పేట, మా నాజీ పేట, చంద్రగఢ్ సంస్థానాల తోపాటు జటప్రోలు సంస్థానం లోని కొంత భాగం వనపర్తి జిల్లాలో అంతర్భాగం అయ్యాయి. వనపర్తి జిల్లా సంస్థానాలు దాదాపు 400 ఏళ్ల పాటు పరిపాలనా కొనసాగించాయి.1948 సెప్టెంబర్ 17 వరకు స్వతంత్ర రాజ్యాలుగా వనపర్తి,ఆత్మకూరు సంస్థానాలు పరిపాలన కొనసాగిస్తే గోపాల్పేట, మాజీ పేట, చంద్రగడ్ సంస్థానాలు దాదాపు 200 ఏళ్లపాటు పాలన కొనసాగించి అనంతరం అనంతరం అంతరించి నట్లు తెలుస్తోంది. వనపర్తి ఆత్మకూరు గోపాల్పేట మానాజీపేట్ సంస్థానాలు రెడ్లకు చెందితే, చంద్రగఢ్ సంస్థానం బ్రాహ్మణ సంస్థానం. వనపర్తి రాజులు స్వయంగా" సుగురు సిక్కాలు " అనే పేరుతో నాణాలు ముద్రించి చలామణి చేశారు. నిజాం సంస్థానంలో నిజాం నాణేలతో పాటు చలామణిలో ఉన్న నాణాలు వనపర్తి గద్వాల సంస్థానాధీశులవె మనం గమనించాలి.

# తెలంగాణ జానపద జాతరలు

" జాతర" అనేది యాత్ర శబ్దభవం- యాత్రర్థులను ఆకర్షించే పండుగయే జాతర. క్రీస్తుశకం 950 యుద్ధమల్లుని బెజవాడ శాసనము లో " జననుత చేబ్రోలు నుండి బెజవాడ జాతరకు వచ్చి " అని పేర్కొన్నారు. తిక్కన గారు ఆంధ్ర మహాభారతం మౌసల పర్వము లో " జాతర సేయగా వలయు సర్వ జనంబులరాశికిన్" అని పేర్కొన్నారు. శబ్దార్థ చంద్రిక లో జాతరను శక్తి ఉత్సవంగా పేర్కొన్నారు.

జానపదుల జీవితంలో మనకు తెలియని అతీతశక్తులు మానవుని నడిపిస్తున్నాయి అనే నమ్మకంతో ఆ అతీత శక్తులను తనకు అందుబాటులో ఉన్నా ఈ శిలను, చెట్టునో, పుట్టనో దేవతగా భావించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తితో పెనవేసుకున్న సగటు భారతీయుని జీవితం గ్రామ సౌభాగ్యం కోసం, పిల్లలు వ్యాధుల బారిన పడకుండా, పాడిపంటలు, సుఖసంతోషాలతో జీవితం గడపడం కోసం సామూహికంగా పూజలు చేశారు. ఆ విధానాలు తర్వాతికాలంలో జాతరలు గా ప్రసిద్ధి చెందాయి. జాతరలు జానపదుల విశ్వాసాలకు, నమ్మకాలకు ప్రతీకలుగా నిలిచాయి.

జాతరలో ముఖ్యంగా శైవ వైష్ణవ జాతరలు ఉన్నప్పటికినీ, ప్రజల కోసం జీవించి ప్రజలతో మమేకమై పోరాడి వీరమరణం పొందిన వారిని కూడా వారి ఆరాధ్యదైవాలు గా భావిస్తూ ప్రజలు వారి పేరు మీదుగా జాతరలు జరుపుకున్నారు. అందులో ముఖ్యమైనది సమ్మక్క-సారలమ్మ జాతరలో గా చెప్పుకోవచ్చు.

తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తోపాటు, గిరిజనుల నాగోబా జాతర, సూర్యాపేట లోని లింగమంతుల జాతర ( పెద్దగట్టు జాతర), మహబూబ్నగర్ జిల్లాలోని కురుమూర్తి జాతర మొదలైనవి ప్రసిద్ధ జాతరలు గా చెప్పుకోవచ్చు.

వనపర్తి జిల్లాలోని ప్రధాన జాతరలు

ఉత్తర శ్రీరంగంగా, శిల్పకళలకు నిలయం గా పిలువబడే శ్రీరంగాపురం జాతర, ఆత్మకూరు పట్టణంలో ని చెరువు ఒడ్డున 50 అడుగుల దూరం లో ఉన్నా వర్షాకాలంలో ఆలయంలోని శివలింగం చాలాసార్లు మునిగిపోయిన నీటిలో ఈదుకుంటూ అయినా సరే జరుపుకునే ఆత్మకూరు జాతర, రాజనగరం జాతర, ఈదమ్మ ను కొందరు ఈడ+మ్మా= భూమి అని అంటారు. ఈమెను స్థల దేవతగా పేర్కొంటారు ఈదు అనగా ఈత చెట్టు. ఈదమ్మ ఉన్న ఊర్లో ఆమెపై రా చేస్తుందని, ఊరికి ఏ దుష్ట శక్తుల వల్ల ఆపదలు రాకుండా కాపాడుతుందని పెద్దలు చెబుతారు పానుగల్ మండల శివారులో పొలాల్లో "పానుగంటి ఈదమ్మ" విలసిల్లింది ఈదమ్మ జాతర, పీపనగండ్ల మండల కేంద్రంలోని పాముకాటు గంగమ్మ జాతరకు 150 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దేవర ఎల్లయ్య కాలం నుండి నేటికీ ఈ జాతర జరుగుతుంది. గంగమ్మ దేవత పాము రూపం ధరించి దేవర్ ఈ వంశంలోని ఒకరిని ముట్టుకోవడం ఇక్కడి ఆనవాయితీ గంగమ్మ జాతర, మఠంపల్లి జాతర, సయ్యద్ షా రాజా వలి జాతర, తిప్పటం పల్లి చౌడమ్మ జాతర, పెద్ద కడుమూర్ లోని గజ్జలఅమ్మ జాతర. మొదలగు జాతరపై విద్యార్థినులు సమగ్రమైన సాహిత్యాన్ని సేకరించారు.






Photos



























THANK YOU